క్లుప్తంగా

వ్యవసాయ పరికరాలు పంపిణీ

మన్ననూర్: ఐసీఐసీఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మన్ననూర్‌లోని రైతులకు శుక్రవారం 20 మందికి వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఆ సంస్థ పెసిలిటేటర్ గంధం అంతయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, వటువర్లపల్లి, మాచారం, వెంకటేశ్వర్లబావి, తుర్కపల్లి తదితర గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఎరువులు, విత్తనాలు, నీటి డ్రమ్ములు, టార్పలిన్‌లు, నాటు కోళ్ల తదితరాలు సబ్సిడీతో అందజేశామన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



కోడేరు: మండలంలోని మాచుపల్లిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు మండ్ల సత్యానారాయణ ఎస్‌పీఎల్ సీజన్- 6 పోటీలను ప్రారంభించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

అచ్చంపేట రూరల్: గతేడాది డిసెంబర్ 31న రంగాపూర్ గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి నలుగురి కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధిత కుటుంబసభ్యులు శుక్రవారం అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంపై..

వెల్దండ: మండలంలోని యెన్నమ్స్ ఆస్పత్రి ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాత్రి కల్వకుర్తికి చెందిన రామాంజనేయులు హైదరాబాదు నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఆకస్మికంగా నిలిపివేశారు. వెనకాల వస్తున్న బైక్ బొలెరోను ఢీకొన్నది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న గణేష్, శివాణిలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బ్లూకోర్టు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారు. ఈ విషయంపై రామాంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

చెత్త బుట్టల పంపిణీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లలో జెడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ, సర్పంచ్ జ్యోతి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్లలో వేయాలని గ్రామస్తులకు సూచించారు. ఉప సర్పంచ్ రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ రఘుపతిరావు, వార్డు మెంబర్లు, మహిళలు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన గెస్ట్ లెక్చరర్లు



కల్వకుర్తిరూరల్: హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో శుక్రవారం నూతన కమిషనర్‌గా శృతి ఓఝూ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్ర నాయకులు యాకూబ్ బాషా, సదానందంగౌడ్ తదితరులు కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గెస్ట్ లెక్చరర్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కృష్ణ, బాలకృష్ణగౌడ్, భీమేష్ తదితరులు ఉన్నారు.

జైహో పోస్టర్ విడుదల

చారకొండ: మండలంలోని జూపల్లిలో శుక్రవారం జైహో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడికి సన్మానం

చారకొండ: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్‌ను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం పని చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బొడ్డు దశరథం, సహదేవ్, లక్ష్మణ్ గౌడ్, మల్లికార్జున్, సత్తార్, కృష్ణయ్య, రమేష్ ఉన్నారు.





లింగాల మండలం అప్పాయపల్లిలో..



కల్వకుర్తిలో..



ఊర్కొండలో



పెద్దకొత్తపల్లిలో..

వివేకానంద జీవితం ఆదర్శం

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అదేవిధంగా క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి సందర్భంగా ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులను సన్మానించారు. విజేతలకు ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్ బహుమతులు అందజేశారు. నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ రాజేందర్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు. క్లాస్‌మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్, కాశీపురం మహేష్, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: వివేకానందుడు చూపిన బాటలో నడుద్దామని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, లయన్స్‌క్లబ్ నియోజకవర్గ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ అన్నారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేష్, కిషన్,రమేష్, రవిగౌడ్, శ్యాం, పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దకొత్తపల్లి: ప్రపంచ దేశాలకు హిందూధర్మాన్ని చాటిచెప్పన మహనీయుడు వివేకానందుడు అని సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో వివేకానంద జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ శశికళ శివశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, మహేశ్, దండు నర్సింహా, పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని గంగారం, పెద్దతండాలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలకపల్లి: వివేకానంద జీవితం ఆదర్శమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) ప్రాంతీయ ప్రచారక్ రాంచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వమత సమ్మేళనంలో భారత గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానందని అని కొనియాడారు. కార్యక్రమంలో నరేంద్రాచారి, ఉమాపతాచారి, రవికుమార్, బాబు సాగర్, రామకృష్ణ పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు అల్లాపూర్, ఎమ్మార్సీ భవనంలో మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వివేకానందకు నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: రామాపురం, ఎన్మన్‌బెట్ల, మాచినేనిపల్లి తదితర గ్రామాల్లో వివేకానంద చిత్రపటానికి వివేకానంద యువక బృందం, గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తా వద్ద వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ కట్టా ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని కోరారు. నారాయణ్‌రెడ్డి, సీహెచ్ మల్లయ్య, కాశన్న, సుధాకర్, జగదీష్, శ్రీనివాసులు, అర్జున్, జంగయ్య, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వక్తలు మాట్లాడారు. అనంతరం శివశక్తి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రక్తదానం చేశారు. ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, యాదయ్య, నెంటరాజు, శేఖర్, రెడ్‌క్రాస్ సిబ్బంది సునీత, కృష్ణవేణి, రవినాయక్, రాజు, ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.

లింగాల: మండలంలోని అప్పాయపల్లి, కోమటికుంటలో వివేకానందుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుడి చూపిన మార్గంలో నడుచుకుంటామని యువత ప్రతిజ్ఞ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సలేశ్వరం, అశోక్, తుల్సిరాం, జాంగీర్, ప్రసాద్, నవీన్, వంశీ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపం వద్ద స్వామి వివేకానంద 161వ జయంతిని వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో క్లాస్ మేట్ క్లబ్ అధ్యక్షుడు పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని సర్పంచ్ తిరుపాటి నాగరాజు అన్నారు. మండలంలోని మల్లేశ్వరంలో ఆయన మాట్లాడారు. సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు, డిష్ రవి, అడ్వకేట్ కిరణ్, సాయి, గంగాధర్, శివలు పాల్గొన్నారు.

ఊర్కొండ: మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహాని పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ముచర్ల జనార్ధన్ రెడ్డి, వెంకోజీ, భగవాన్ గౌడ్ పాల్గొన్నారు.

మన్ననూర్: శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్రెం నారాయణ, పుల్జాల శేఖర్, నర్సింహ్మా, చంద్రమౌళి, బాలకృష్ణ, భరత్, రమేష్, శ్రీను, పాల్గొన్నారు.



అచ్చంపేటలో..



మన్ననూర్‌లో

స్వామి వివేకానందుడు, అలిశెట్టికి ఘన నివాళి

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద, అలిశెట్టి ప్రభాకర్ జయంతిలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. అలిశెట్టి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జ్ఞానవాసల్య ఆశ్రమ విద్యార్థులకు ఒకరోజుకు సరిపడా భోజనాల ఖర్చులను అందజేశారు. కార్యక్రమంలో సంతోష్, శ్రీనివాసులు, రవికిరణ్ రెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.



పూజలో పాల్గొన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



కొల్లాపూర్‌లో..



పెంట్లవెల్లి మల్లేశ్వరంలో..



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో..



ఉప్పునుంతలలో



తాడూరులో..



తెలకపల్లిలో..

18న సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎన్నిక



వెల్దండ: మండల సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎన్నికకు శుక్రవారం ఎన్నికల అధికారి కె. శ్రీరాములు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సింగిల్ విండో వైస్ చైర్మన్ పదవికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్న వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ పదవికి రాజీనామా చేశారని తెలిపారు. 18న ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్‌లను స్వీకరిస్తామన్నారు. అదే విధంగా 12 గంటల నుంచి 2 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, విత్‌డ్రాకు అవకాశం ఉందన్నారు. సింగిల్‌విండో కార్యాలయంలో 3 గంటల నుంచి 5గంటల వరకు ఎన్నిక నిర్వహించి ఫలితాలనే వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు, సీఈఓ శ్రీనివాసులు, డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, నాగులునాయక్, శేఖర్, గండయ్య, ఎల్లమ్మ, రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నరేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

త్వరలో ఆర్టీసీకి మంచిరోజులు



కల్వకుర్తి: త్వరలో ఆర్టీసీ ఉద్యోగులకు మంచి రోజులు రానున్నాయని ఉద్యోగుల సంఘం టీఎంయూ గౌరవాధ్యక్షుడు అశ్వత్థామరెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేటకు వెళ్తున్న సందర్భంలో కల్వకుర్తి డిపో వద్ద ఉద్యోగులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో డిపో ఉద్యోగులు రవీందర్, ఆరిఫ్, ఎల్‌పి రెడ్డి, శ్రీనివాసులు, చిన్నికృష్ణ, నరేందర్, బస్వీరాం, డీఎస్ చారి, వీసీఎన్ రెడ్డి, మెకానిక్‌లు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఇటీవల తహసీల్దార్‌గా హిమబిందును మంచాలకట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సన్మానించారు. అదేవిధంగా వారితో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డబ్బ గోవిందు, ఎత్తం కుర్మయ్య, రాఘవేంద్ర, హనుమంతు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరచిపోలేం



ఎమ్మెల్యేకు వంశీకృష్ణకు స్వాగతం పలుకుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

అచ్చంపేట రూరల్: రాష్ట్ర ఏర్పాటులో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరచిపోలేమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను ఆర్టీసీ ఉద్యోగులు సన్మానించారు. అంతకుముందు టీఎంయూ డిపో అధ్యక్షుడు ఏజే రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఫలాలు అందేలా చూస్తామన్నారు. 20 కొత్త పల్లె వెలుగు బస్సులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఎంయూ వ్యవస్థాపకుడు అశ్వత్థామరెడ్డి, మోహన్‌లాల్, ఏకేగౌడ్, బీఎస్ రెడ్డి, వెంకటేష్, ఇందిరమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని దేవదారికుంట తండాలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విజేతలకు మెమోంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, రాజేందర్, బాన్యానాయక్, గోవింద్ సింగ్, రతన్‌సింగ్, కృష్ణ, రమేష్, మత్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని అన్నారంలో ఈ నెల 15, 16వ తేదీల్లో నిర్వహించే చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గోపాల్, నాయకులు రంగారెడ్డి, చెన్నయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్షతలు పంపిణీ

చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో అయోధ్య రాముడి అక్షతలను శుక్రవారం ఇంటింటికి పంపిణీ చేశారు. అంతకు ముందు సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి అలయంలో అక్షతలకు పూజలు నిర్వహించారు. గ్రామస్తులు భజన కీర్తనలు ఆలపిస్తూ ఊరేగింపుగా వెళ్లి గడపగడపకు అక్షతలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో 12వ రోజు అయోధ్య రాముడి అక్షతలను పంపిణీ చేశారు. స్థానికులు మంగళహారతులతో కలశానికి స్వాగతం పలికారు. ఉమాపతి ఆచార్యులు, సురేష్, రామకృష్ణ, నరేంద్రాచారి, ఎర్రగిన్నెల రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శుక్రవారం బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి బహుమతులు అందజేశారు. పండుగ విశిష్టతను వివరించారు. పాఠశాల డైరెక్టర్ కర్ణాకర్‌రెడ్డి, నర్సింహా, ప్రిన్సిపాల్ ప్రీతిరాజు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో సంతూర్ సోప్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. తహసీల్దార్ ఉమ, ఆర్‌ఐ అనిల్, ప్రత్యూష, పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



కల్వకుర్తిరూరల్: సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ నిలుస్తుందని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జాతీయ యువజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగురవేసే పోటీలు ఏర్పాటు చేశారు. గంగిరెద్దులను కళాశాల ప్రాంగణంలోకి ఆహ్వానించి వాటి ఆవశ్యకతను వివరించారు. బోగి మంటలు వేసి పాలుపొంగించారు. విద్యార్థులు నృత్యాలు, కోలాటాలతో అలరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, సహస్ర, నవీన్, ప్రవళిక, రహెమత్, సిద్దార్థ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఉమామహేశ్వర ప్రాజెక్టు రిజర్వాయర్ పనులను నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం అదనపు కలెక్టర్ సీతారామారావు, అడిషనల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లకు బల్మూరు, అనంతవరం, అంబగిరి, మైలారం రైతులు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు నిర్మాణంతో గ్రామాల శివారులో చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములతో పాటు ఇళ్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రైతులతో పాటు కూలీల జీవన స్థితిగతులు అధ్వానంగా తయారవుతాయన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వెంచర్ పనుల నిలిపివేత

ఊర్కొండ: మండల కేంద్రం శివారు సర్వే నం.401, 402లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వెంచర్‌లో అభివృద్ధి పనులను నిలిపివేసినట్లు పంచాయతీ కార్యదర్శి మోతీలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీటీసీపీ లే అవుట్ లేకుండా, ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. తక్షణమే పనులు ఆపేయాలని నిర్వాహకులకు నోటీసులు అందించామని ఆయన పేర్కొన్నారు.

వరిదేల శమీవృక్ష అభివృద్ధి కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: పట్టణంలోని వరిదేల శమీవృక్ష అభివృద్ధి కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బల్మూరి రాంచందర్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా సిబ్బది నర్సింహరావు, ప్రధాన కార్యదర్శిగా మేకల కిషోర్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా సురేందర్‌సింగ్, చేపల రాజు, మేకల సాయిలుయాదవ్, కార్యదర్శులుగా మేకల రాముడుయాదవ్, యం.కమలాకర్‌రావు, మధుసూదన్, గౌరమోని శేఖర్, సుంకరి పురేందర్, సహాయ కార్యదర్శులుగా కాడం శ్రీను, సి.కృపాకర్‌రావు, సురగొని వెంకటస్వామిగౌడ్, హోటల్ గోవిందు, ఇరగదిండ్ల పరమేష్, కోశాధికారిగా మేకల కృష్ణయ్య, ప్రచార కార్యదర్శులుగా పాలడుగుల శ్రీను, మేనుగొండ కురుమూర్తియాదవ్ తదితరులను ఎన్నుకున్నారు.

వైభవంగా కూడార్రై ఉత్సవం

కందనూలు: జిల్లా కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం కూడార్రై ఉత్సవం వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 27రోజు అర్చకబృందం శాస్త్రోక్తంగా కూడార్రై ఉత్సవం పూజలు చేశారు. ప్రత్యేకంగా కూడార్రై ఉత్సవాన్ని ప్రత్యేక మంత్రాల మధ్య కొనసాగింది. గోదా అమ్మవారికి ప్రసాదాలను నివేదన చేశారు. ధనుర్మాస విశిష్టతను అర్చకులు వివరించారు. కార్యక్రమంలో రామాలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్, కందాడై శ్రీనివాసాచార్యులు, గోమటం మురళీమోహన్ ఆచార్యులు, గోమటం శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ పద్మావతి, రామాలయ నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, సాయి యువత, అన్న ప్రసాద కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని వట్టెం వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూడార్రై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యులు, అర్చక బృందం శాస్త్రోక్తంగా కూడార్రై ఉత్సవ పూజలు చేశారు. గోదా అమ్మవారికి 108 గంగాలాల ప్రసాదాలను సమర్పించారు. ఉత్సవం తిలకించేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు.



వట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడార్రై ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి

బిజినేపల్లి: అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వందశాతం పూర్తి చేసినట్లు మండల ప్రత్యేక అధికారి రమాదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణతో కలిసి దరఖాస్తుల నమోదును పరిశీలించారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామాల నుంచి 22,282 అభయహస్తం దరఖాస్తులు వచ్చాయని, ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు.

కల్వకుర్తిరూరల్: ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శుక్రవారం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 12489 దరఖాస్తులు అందాయన్నారు.

నేడు బండలాగుడు పోటీలు

తాడూరు: మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా శనివారం అంతరాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వాహకులు ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం 8–12 జతల వృషభరాజాలు పాల్గొంటాయని వివరించారు. మొదటి బహుమతి రూ.80 వేల నుంచి ప్రారంభమవుతుందని వరుసగా ఎనిమిది స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.